సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 92 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 27.07.2025



## పవన్ సార్ నన్ను నమ్మారు

- నటి శృతిహాసన్ ఆసక్తికర కామెంట్స్



# జలధారకు.. బురద దారి

## తెలంగాణ నయాగార 'రాయికల్ జలధార'

- సందర్శకులు పెరుతుతున్నా.. సౌకర్యాలు సున్నా..
- పట్టించుకోని పాలకులు

చుట్టూ కొండలు, ఆ కొండలలో పరుచుకున్న పచ్చదనం, అక్కడ ఆరబోసిన అందాల ఆకృతి, అద్భుత ప్రకృతి వనం, ఆ మధ్యలో కొండల నుంచి జాలువారుతూ జలనాట్య సవ్వడి. యాడాదికోసారి కనువిందు చేసే తెలంగాణ నయాగార రాయికల్ జలధార.. వర్షా కాలం వచ్చిందంటే రాయికల్ కోటగిరి గట్లకు పర్యాటకుల సందడి మొదలవుతుంది. ఈ అందమైన దృశ్యాలన్ని చూసేందుకు సందర్శకులకు అవస్థలు మాత్రం తప్పడం లేదు.

2లో

## 'డబుల్' ఇండ్లకూ రూ.5 లక్షలు

- వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్
- వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలను మంజూరు చేయనున్నట్టు చెప్పారు.

3లో



## అమ్మలా.. లాలించి.. పాలు తాగించి..

- ఖిలాషాపూర్ శిశువును లాలించిన కలెక్టర్ దంపతులు
- భావోద్వేగానికి గురైన కలెక్టర్ సతీమణి సయ్యద్ అమ్రిన్

3లో

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way




# జలధారకు.. బురద దారి



## తెలంగాణ నయాగార 'రాయికల్ జలధార'

- సందర్శకులు పెరుతుతున్నా.. సౌకర్యాలు సున్నా..
- పట్టించుకోని పాలకులు, అధికారులు

(కనుకుంట్ల కృష్ణహరి, సైదాపూర్)

చుట్టూ కొండలు, ఆ కొండలలో పరుచుకున్న పచ్చదనం, అక్కడ ఆరబోసిన అందాల ఆకృతి, అద్భుత ప్రకృతి వనం, ఆ మధ్యలో కొండల నుంచి జాలువారుతూ జలనాట్య సవ్వడి. యాడాదికోసారి కనువిందు చేసే తెలంగాణ నయాగార రాయికల్ జలధార.. వర్షాకాలం వచ్చిందంటే రాయికల్ కోటగిరి గట్లకు పర్యాటకుల సందడి మొదలవుతుంది. ఈ ఏడాది కూడా గత వారం రోజులుగా రోజులుగా కురుస్తున్న వర్షాలకు కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయికల్ గ్రామ శివారులోని కోటగిరిగట్లు, పెద్దగట్లుగా పిలవబడే వందల ఎకరాల విస్తీర్ణంలో పరుచుకున్న ప్రకృతి అందాల నడుమనే రాయికల్ జలపాతం సందర్శకులకు కనువిందు చేస్తోంది. కాగా రెండు రోజులుగా జలపాతాలు జెండాగుట్ట నుంచి జలజాలు ప్రారంభమైంది. దీంతో సంతోషంగా సందర్శకులు భారీగా తరలివస్తున్నారు. ఈ అందమైన దృశ్యాన్ని చూసేందుకు కరీంనగర్, మెదక్, వరంగల్ ఉమ్మడి జిల్లాల నుంచి సందర్శకులు వస్తున్నారు. జలపాతాల అందాలను ఆస్వాదిస్తూ ఎగిసిపడుతున్న నీటిలో తడిసి ముద్దవుతున్నారు. ముఖ్యంగా యువకులు, చిన్నారులు ఇక్కడికి భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.

### బురద దారులు..

జలపాతాలకు భారీగా తరలివస్తున్న సందర్శకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, మండల కేంద్రం సైదాపూర్ నుంచి, హనుమకొండ జిల్లా ముల్కనూర్ నుంచి వేర్వేరు దారులు ఉంటాయి. ఈ దారులన్నీ తారు కొట్టుకుపోయి గుంతలుగా మారి ప్రయాణానికి అసౌకర్యంగా ఉన్నాయి. రాయికల్ గ్రామం నుంచి జలపాతాలకు సుమారు రెండు కిలోమీటర్ల మట్టి దారి ఉంటుంది. అయితే వర్షాల కారణంగా ఈ దారి పూర్తిగా అసౌకర్యంగా ఉంటుంది. దారి పొడవునా వరద నిండుకుంటుంది. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు అధిక సంఖ్యలో రావడంతో ఈ దారి బురద దారిగా పోయింది. దారి పొడవునా వాహనాలు నిలిచిపోవడం, బురద గుంతలు దాటడానికి నిరీక్షించడం, వాహనాలకు, దర్శకులకు బురద



చిమ్మడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జలపాతాలకు చేరే కొద్ది దూరంలో వాహనాలు నెలపాల్సి వస్తుంది. అటవీ ప్రాంతం కావడంతో అడవి శాఖ అధికారులు గేట్ ఏర్పాటు చేసి లోనికి వాహనాలకు ప్రవేశానికి అనుమతి ఇవ్వలేదు. దీంతో వాహనాలకు పార్కింగ్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. గతంలో స్థానికులే ఈ రహదారిని మెరుగుపరచడానికి సంఘాల పోగుచేసుకుని మట్టిబాటను మెరుగుపరిచారు. ప్రభుత్వం వైపు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదనే విమర్శలున్నాయి.

### అసౌకర్యాల జలపాతం...

అందాల జలపాతాలు చూడటానికి దర్శకుడు తండోపతండాలుగా తరలివస్తున్నప్పటికీ ఇక్కడి అసౌకర్యాలను చూసి విసుగు చెందుతున్నారు. పాలకులు గాని ప్రభుత్వాలు కానీ, నాయకులు గాని ఈ పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన చేయకపోవడం విచారకరం. వర్షా లు కురుస్తున్నాయి. ఇక్కడ ముసురు కురిసినా బురద చిమ్ముతుంది. బాటలు సక్రమంగా లేకపోవడం, వర్షం వస్తే సందర్శకులకు నీడ సౌకర్యం లేకపోవడం, జలపాతాలకు వెళ్లడానికి బాటలు వేయకపోవడంతో రాళ్లు, పొదలు, బురదలో అవస్థ పడుతూ జలపాతాల వద్దకు చేరుకుంటున్నారు.ఎలాంటి రక్షణ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో గుట్టల పైకి వెళ్తున్న సందర్శకులు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో కొండల పై భాగంలో కి వెళ్లిన సందర్శకులు తేనెటీగల దాడి ప్రాణాల మీదికి తెచ్చింది. ఇక్కడ సౌకర్యాలతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సందర్శకులు కోరుతున్నారు.

### పిక్నిక్ స్పాట్..

రాయికల్ జలపాతాల ప్రాంతం అందమైన ప్రక్రృతి. ఈ ప్రక్రృతి వనంలో అందమైన కొండలు, కొండల చుట్టూ అల్లుకున్న పచ్చదనం, జలపాతాలకు తోడు అందమైన మోహిని చెరువు, పక్కనే మెమరీ గుట్ట మంచి పిక్నిక్ స్పాట్ గా ఉంది. యువకులు ఎక్కువగా త్వరలో వస్తుండగా, కుటుంబ సమేతంగా దర్శకుడు వస్తున్నారు. ఇక్కడే విందు కార్యక్రమాలకు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని వ్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి సౌకర్యాలను కల్పిస్తే ఉంటుందని సందర్శకులు కోరుకుంటున్నారు.

### హామీలు ఏమాయే?..

గతంలో అధికారులు నాయకులు, పాలకులు వచ్చి హామీలిచ్చారు. కానీ హామీలుగానే మిగిలిపోయాయి. ఇచ్చిన హామీలు కొన్ని..

- పోలీస్ అవుట్ పోస్ట్ చేస్తాం.
- జలపాతం పైకి మెట్ల మార్గం వేస్తామన్నారు.
- కేంద్ర, రాష్ట్రపర్యాటక శాఖ ల దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకువెళ్లగా స్పందించారు కానీ ఫలితం శూన్యం.
- స్వరాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల సమయాలలో హామీ ఇస్తున్నారు. మర్చిపోతున్నారు.
- వాటర్ ఫాల్స్ వరకు మెరుగైన రహదారి, విద్యుత్ సౌకర్యం, స్త్రీలకు డ్రెస్సింగ్ రూమ్స్, పైకి మెట్ల మార్గం, హెచ్చరిక బోర్డు లు, జారిపడకుండా స్టీల్ గ్రిల్స్, పార్కింగ్ ప్లేస్, ప్రమాదాలు జరిగితే అందుబాటులో వైద్య సౌకర్యం, అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలి.
- వర్షాలకు ఇబ్బంది పడకుండా రేకుల షెడ్లు, రాయికల్ నుంచి మెరుగైన తార్ సౌకర్యం, సైదాపూర్ రాయికల్, ముల్కనూర్ రాయికల్ తార్ రోడ్డు విస్తరణ చేస్తే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచడానికి దోహదపడుతుంది.



# అమ్మలా.. లాలించి.. పాలు తాగించి..

- ఖిలాషాపూర్ అనాథ శిశువును లాలించిన కలెక్టర్ దంపతులు
- భావోద్వేగానికి గురైన కలెక్టర్ సతీమణి డాక్టర్ సయ్యద్ అఫ్రిన్



**జనగామ, మన చౌరాస్తా :** కళ్లు తెరవని పసిబిడ్డను మానవత్వం, కనికరం లేని ఓ తల్లి వదిలి వెళ్లిపోతే.. విషయం తెలిసిన ఓ అమ్మ మనసు ఆ బిడ్డ పైకి లాగింది. బిడ్డ ఆరోగ్యం ఎలా ఉందో.. ఒక్కసారి ఆ బిడ్డను చూడాలని.. ఒక్కసారి తన వొడిలోకి తీసుకోవాలని అనుకున్నది ఆ అమ్మ.. ఆ అమ్మ మరెవరో కాదు.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సతీమణి డాక్టర్ సయ్యద్ అఫ్రిన్.. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్‌లో 9 రోజుల కింద గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లిన నవజాత మగ శిశువు ప్రస్తుతం మహిళా శిశు ఆరోగ్య కేంద్రం ఎంసీహెచ్‌లో వైద్య పర్యవేక్షణలో ఉన్న విషయం తెలిసిందే.. శుక్రవారం రాత్రి ఆ పసి బిడ్డను చూడటానికి కలెక్టర్ దంపతులు ఎంసీహెచ్‌ను సందర్శించారు. ఆ బిడ్డను చూడాలని ఆనాడే.. కలెక్టర్ దంపతులు అనుకున్నప్పటికీ అప్పుడే పుట్టిన బిడ్డ అందులోను.. ఎలాంటి కనీస వైద్యం అందని ఆ బిడ్డకి ఇన్‌ఫెక్షన్లు సోకే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మెరుగైన వైద్యం అందిన తరువాత బిడ్డను చూడటానికి వెళ్లారు. కలెక్టర్ సతీమణి ఆ శిశువును కాసేపు తన వొడిలోకి తీసుకోని లాలించింది. తాను కూడా ఒక చిన్నారికి తల్లి కదా.. పసి బిడ్డకి తల్లి అవసరం ఎంత అవసరమో తెలుసుకుని బావోద్వేగానికి లోను అయ్యింది. ఎంతో ముద్దుగా ఉన్న ఆ బిడ్డను చూసి.. ఓ పక్క సంతోషంతో.. మరో పక్క బాధతోనే బిడ్డకు తానే స్వయంగా అమ్మగా పాలు తాగించింది. బిడ్డలు దేవుడు ఇచ్చే వరమని అలాంటి బిడ్డలను అనాథగా వదిలి వెళ్లి పోవడం చాలా బాధాకరమన్నారు.



# ‘డబుల్’ ఇండ్లకూ రూ.5 లక్షలు

- వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్
- వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వరంగల్, మన చౌరాస్తా :**

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్ధిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నా కూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం నాడు వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్ టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు.

### ఓరుగల్లు రెండో రాజధానిగా...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండో రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి కృషి చేయాలన్నారు. భద్రకాళి ఆలయ మాడవీధులతో పాటు కల్యాణ మండపం, పూజారి నివాసం , విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు. సమావేశంలో ఎంపీ బలరాం నాయిక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.నాగరాజు, గండ్ర సత్యనారాయణ, నాయిని రాజేందర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణితో పాటు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్‌ను కలిసిన కొమ్ము సాయి

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను బీసీ నాయకుడు కొమ్ము సాయి ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్టలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొమ్ము సాయి మాట్లాడుతూ వచ్చే గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల న్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. దీనిపైన ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బీసీలకి తగిన న్యాయం జరిగేలాగా పోరాడుతామని తెలిపారు.



## పాఠశాలను దత్తత తీసుకున్న ‘మిషన్ మోడ్స్’ సంస్థ

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** దేవరుప్పుల మండలంలోని హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలను హైదరాబాద్ మల్కాజ్గిరికి చెందిన మిషన్ మోడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ దత్తత తీసుకుంది. పాఠశాలకు అవసరమైన పెయింటింగ్స్, కంప్యూటర్ సిస్టం, మైక్ సెట్ అందజేయడంతో పాటు పిల్లలకు షూస్, టై, బెల్ట్, ఐడీ కార్డ్స్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలం నర్మద అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ఎంఈవో కళావతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మిషన్ మోడ్స్ సంస్థ ప్రతినిధుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కామారెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జినుకల రాజేందర్, మిషన్ మోడ్స్ సంస్థ ప్రతినిదులు గౌతమ్, ఉపాధ్యాయురాలు జోగు సునీత, ఏపీసీ చైర్మన్ కారుపోతుల భద్రమ్మ, సంస్థ ప్రతినిధులు విక్రమ్, చైతన్య, సాయి కృష్ణ, వినోద్, ప్రణీత్, సాయి గౌడ్, అరుణ్, విజయ్, సాయికిరణ్, నాని, మధు, శివ, లెరాయి, కుశాల్, ప్రవీణ్, సాయినాథ్, పవన్, భరత్, శ్రీకాంత్, వెంకటమ్మ, కేతమ్మ పాల్గొన్నారు.

## సైనికుల కుటుంబానికి అండగా ఉండాలి

**నల్లగొండ, మన చౌరాస్తా :** దేశ సేవలో ఉంటూ వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు అండగా ఉండడానికి దాతలు ముందుకు రావాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సంధి పాపి రెడ్డి, కోశాధికారి భాస్కర్ రెడ్డి కోరారు. అమర జవాన్ల కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి నిర్వహించే కార్యక్రమాలకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ పట్టణం పానగల్ రోడ్డులోని జిల్లా సైనిక సంక్షేమ సంఘం భవనంలో కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో మృతి చెందిన అమర జవాన్ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన లాన్స్ నాయక్ గోపయ్య చారి, మిట్ట శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. యోగ సింధుర్ ఫౌండేషన్ సహకారంతో వీరమరణం పొందిన జవాన్ల కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో యోగ సింధు ఫౌండర్ యోగ నారాయణ, ఫౌండేషన్ ప్రెసిడెంట్ శివ దుర్గాప్రసాద్, ఏడిఈ కట్కూరి శ్రీనివాస రెడ్డి, రామారావు, యోగా గురువు చంద్రశేఖర్, డాక్టర్ వ్రజా స్వాతి, డాక్టర్ చంద్రశేఖర్, సైనికుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కొల్లోజు వెంకటాచారి, జి సత్యనారాయణ రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** తాటి చెట్టు నుంచి కిందపడి మరణించిన, శాశ్వత వికలాంగులైన వారికి ప్రభుత్వం వెంటనే 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు. చేర్యాలలో శనివారం రోజున కల్లుగీత సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, చేర్యాల పట్టణ అధ్యక్షులు గుడాల గణేష్, పట్టణ కార్యదర్శి పచ్చిమట్ల రాములు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో ప్రమాదానికి గురైన బూరగోని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ఆయన వెంట సిద్ధిరాములు, తాళ్లపల్లి రాజు గౌడ్, వెంకటయ్య, భాస్కర్, రాజయ్య, బూరగొని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తలైవాతో మరో మూవీ రేడీ..

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు.

కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడిరచాడు.





# పవన్ సార్ నన్ను నమ్మారు

## నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబందం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హింది, ఇంగ్లీష్ ఇండస్ట్రీలలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీమణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీమణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటుడు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.



# జోరుగా ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్..

## ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోండగా.. జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.